సంఘాల బలోపేతానికి ‘సీఆర్‌పీ వ్యూహం’

● తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలపాలి
● సెర్ప్ రాష్ట్ర సీఈవో దివ్య దేవరాజన్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 7: మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ‘సీఆర్‌పీ వ్యూహం’ అనే కార్యక్రమాన్ని పాలమూరు నుంచి ప్రారంభించినట్లు రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సీఈవో దివ్య దేవరాజన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సీఆర్‌పీ వ్యూహం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ విజయేందిరబోయితో కలిసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఆర్‌పీలు త్రిపుర, గోవా, ఇతర రాష్ట్రాల్లో మహిళలకు సంఘాల ఏర్పాటుపై శిక్షణ ఇచ్చారన్నారు. మన రాష్ట్రంలో మన ప్రాంతంలో సీఆర్‌పీలు గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతం చేసేందుకు సీఆర్‌పీ వ్యూహం చేపట్టినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో పాలమూరు మహా సమాఖ్య, స్తంభాద్రి మహా సమాఖ్య, ఓరుగల్లు మహా సమాఖ్యకు చెందిన సీఆర్‌పీలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సీఆర్‌పీలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబ్‌నగర్, జోగుళాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, వికారాబాద్ జిల్లాలో మహిళా సంఘాల ఏర్పాటు, ప్రోత్సాహం, బలోపేతానికి 8రోజులు కేటాయించిన జిల్లాల్లో గ్రామాలకు వెళ్లి అవగాహన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామాల్లో తిరిగి వారు పరిశీలించిన అంశాలు కలెక్టర్లకు రిపోర్టు అందజేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఐటీ, పరిశ్రమల ఏర్పాటు, జీడీపీలో ముందు స్థానంలో ఉన్న మహిళలు, పిల్లల్లో పోషకాహార లోపం, ఎత్తు, బరువు తక్కువ ఉన్న పిల్లలు ఉన్నారన్నారు. స్వయం సహాయక సంఘాల్లో 47 లక్షల మంది మహిళలు రాష్ట్రంలో సభ్యులుగా ఉన్నారన్నారు. ప్రైవేటు, మైక్రో ఆర్థిక సంస్థల రుణం చక్రవడ్డి ఉచ్చులో పడకుండా మహిళలను ఆదుకోవాలని శ్రీనిధి, పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ ద్వారా రుణం అందించాలన్నారు. రికార్డులు సక్రమంగా ఉంటేనే లోన్ బీమా, ప్రమాద బీమా అందుతుందన్నారు. కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ.. సంఘాల బలోపేతం సీఆర్‌పీ వ్యూహం కార్యక్రమం మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తాను రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థలో సీఈ, ఈవోగా, డీఆర్డీఏ ఏపీడీగా పనిచేశానని, పేదరిక నిర్మూలనకు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలు, గ్రామైక్య సమాఖ్య, మండల సమాఖ్య, జిల్లా సమాఖ్య, రాష్ట్ర సమాఖ్యలు బాగా పనిచేసి దేశానికి ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలపాలన్నారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, సెర్ప్ ఐబీ డైరెక్టర్ నవీన్, డీఆర్డీవోలు నర్సింహులు, నర్సింగరావు, శ్రీనివాస్, మొగిలప్ప, అదనపు పీడీలు, ఏపీఎంలు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి ‘సీఆర్‌పీ వ్యూహం’ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్

భూత్పూర్ బల్దియా అభివృద్ధికి కృషి

భూత్పూర్‌లో మున్సిపాలిటీ కొత్త ట్రాక్టర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎమ్మార్

● ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, ఫిబ్రవరి 7: భూత్పూర్ మున్సిపాలిటీని అన్ని విభాగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే పట్టణంలోని 2, 4, 5, 9, 10వ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 10వ వార్డులోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రూ.2కోట్లతో ఊరచెరువుకు చెందిన ఇరిగేషన్ కాల్వ నిర్మాణ పనులు, మున్సిపాలిటీలో దెబ్బతిన్న రోడ్ల నిర్మాణాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 4, 5వ వార్డులో సీసీరోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీకి కొత్తగా రెండు ట్రాక్టర్లు, ఓ వైకుంఠ రథం మంజూరైనట్లు తెలిపారు. మున్సిపాలిటీ ఏ అవసరం ఉన్నా వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. మద్దిగట్ల, పోతులమడుగు, కప్పెటలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్, తాసీల్దార్ జయలక్ష్మి, ఏఈ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వంద నియంత్రికలు మంజూరు

మూసాపేట, ఫిబ్రవరి 7: తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవరకద్ర నియోజకవర్గంలో రైతుల కోసం వంద విద్యుత్ నియంత్రికలు మంజూరు చేయించినట్లు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం మండలంలోని జానంపేటలో శుక్రవారం నూతనంగా మంజూరైన విద్యుత్ నియంత్రికలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శెట్టి శేఖర్, మాజీ ఎంపీపీ కృష్ణయ్య, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేత్రానందంగా బండలాగుడు

మండలంలోని రాచాలలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పోటీలను ఎమ్మెల్యే జీఎమ్మార్ హాజరై ప్రారంభించారు. మొత్తం ఏడు జతల ఎడ్లు బల ప్రదర్శనలో పాల్గొన్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

భోస్‌ను పరామర్శిస్తున్న మాజీ జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 7: అడ్డాకుల మండలంలోని బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను శుక్రవారం మాజీ జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి పరామర్శించారు. మండలంలోని కాటవరం గ్రామానికి చెందిన నందిపేట రాజు, శిరీష దంపతులు హైదరాబాద్‌లో కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల శిరీష విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన విషయం తెలిసి మాజీ జెడ్పీటీసీ గ్రామానికి వెళ్లి రాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా అడ్డాకులలోని ఎస్సీ కాలనీకి చెందిన సీనియర్ నాయకుడు మునగల ఆశన్న కుమారుడు భోస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. అతని వద్దకు వెళ్లి బాధితుడిని పరామర్శించి ఆర్థికపరిస్థితిపై ఆరా తీశారు. మండలంలోని బలీదుపల్లికి చెందిన మాజీ సర్పంచ్ పద్మ భర్త నర్సింహ, కార్యకర్త మొగిలయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా.. వారిని పరామర్శించారు. పక్షవాతంలో బాధపడుతున్న నడిమింటి నాగమ్మను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులున్నా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. కార్యక్రమాల్లో సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దయాకర్, సుమతమ్మ, భీంరెడ్డి, రామచంద్రయ్య, రాజవర్ధన్‌రెడ్డి, ఖాజాగోరి, చంద్రమోహన్‌రెడ్డి, శ్రీధర్, శ్రీశైలం, కొండన్న, బాలరాజు, డానియేలు, మహేశ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అల్బెండజోల్ మాత్రలు వేయించాలి

ఊట్కూర్, ఫిబ్రవరి 7: చిన్నారులల్లో రక్త హీనత, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, ఏకగ్రాత లోపించడం వంటి వాటిని అల్బెండజోల్ నివారిస్తుందని పీహెచ్‌సీ వైద్యురాలు సంతోషి అన్నారు. జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక రైతు వేదికలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలకు నులి పురుగు నివారణపై శిక్షణ శిబిరం నిర్వహించారు. 1–19 వయస్సు గల పిల్లలందరికీ విధిగా అల్బెండజోల్ మాత్రలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ భవాని, ఎంపీహెచ్ఈవో విజయకుమార్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ ఏపూర్ సురేష్ కుమార్ తండ్రి ఏపూర్ నారాయణరెడ్డి ఈ దిగువ కనపరచిన ఆస్తిని రిజిస్ట్రేషన్ సేల్ డీడ్ నెం.4882/2018, తేదీ 11-04-2018, (సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ మహబూబ్‌నగర్) ద్వారా కొన్నారు. ఇట్టి ఆస్తికి సంబంధించిన రెండు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెంబర్స్ 9149/2006, తేదీ 23-12-2006 మరియు 3950/2016, తేదీ 21-03-2016 పోయినవి. తదుపరి పోలీస్ కంప్లెంట్ ఇవ్వడం జరిగింది. తదుపరి పోలీస్ వారు విచారణ జరిపి మిస్సింగ్ సర్టిఫికెట్ జారీ చేసినారు. ఇట్టి మిస్సింగ్ సర్టిఫికెట్ ఆధారంగా వారు సదరు డాక్యుమెంట్ల యొక్క నకలు కాపీలు పొంది బ్యాంకు రుణం పొందాలని బ్యాంకు వారిని సంప్రదించడం జరిగింది. కావున ఇట్టి డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికినా లేదా ఏదైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ క్రింది చిరునామాకు 7 రోజులలోగా తగిన ఆధారాలతో సంప్రదించగలరు. తదుపరి ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి షెడ్యూలు:- ప్లాట్ నెం.69, విస్తీర్ణం 241.77 చ. గజాలు. సర్వేనెం.186/ఆ, 188/అ, 188/ఆ, 187, 191 & 191/అ
హద్దులు: తూర్పు: ఇతరుల భూమి, **పడమర:** ప్లాట్ నెం.67 68, **ఉత్తరం:** ప్లాట్ నెంబర్ 66, **దక్షిణం:** 20 ఫీట్ల రోడ్డు
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 7: దేవరకద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ సబ్జెక్టు బోధించేందుకు అతిథి అధ్యాపక పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సంబంధిత పీజీ కోర్సులో కనీసం 55శాతం మార్కులు ఉండి నెట్, సెట్, పీహెచ్‌డీ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు సంబంధిత పీజీలో కనీసం 50శాతం మార్కులు ఉండాలని పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు ఈనెల 10వ తేదీ సాయంత్రం 4గంటల్లోగా దేవరకద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 11వ తేదీన ఉదయం 10:30గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

పాలమూరును ప్రథమ స్థానంలో నిలపాలి

● కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 7: పదో తరగతి ఫలితాల్లో పాలమూరును ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రం న్యూటౌన్‌లోని షాసాబ్‌గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి ఇంగ్లిష్, ఉర్దూ మీడియం తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. బోధన, మెనూ తదితర అంశాలపై మాట్లాడి వివరాలు సేకరించారు. విద్యార్థులు పాఠ్యాంశాలు చదివి అవగాహన చేసుకోవాలని సూచించారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత, వంటగది, స్టోర్ రూం, నిత్యావసర సరుకుల వినియోగం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, గుణాత్మక విద్యను అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని, సమీపంలో ఉన్న పార్క్ నుంచి పాఠశాలలోకి ప్రవేశించే దారి మూసివేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

సెజ్‌లో కేబీఆర్ ఇండస్ట్రీని ప్రారంభించిన అసెంబ్లీ స్పీకర్

ఇండస్ట్రీలో మిషిన్‌ను ఆన్‌చేసిన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 7: మండలంలోని పోలేపల్లి సెజ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కేబీఆర్ ఇండస్ట్రీని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రారంభించారు. శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డితో కలసి ఆయన రిబ్బన్ కట్ చేసి ఇండస్ట్రీని ప్రారంభించారు. ఆ తర్వాత ఇండస్ట్రీలోని మిషిన్‌ను ఆన్ చేశారు. అదేవిధంగా జడ్చర్లలోని ఇందిరానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎస్ డెంటల్ దవాఖానను పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు క్రీడల్లోనూ రాణించాలి

మెడల్ వేస్తున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, ఫిబ్రవరి 7: మహిళలు క్రీడల్లోనూ రాణించాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు. కరీంనగర్ జిల్లాలో జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1వరకు మూడో తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025 నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాలోని ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో పనిచేస్తున్న సంధ్యారాణి లాంగ్‌జంప్‌లో ప్రతిభ చాటి బ్రౌన్ మెడల్ సాధించింది. శుక్రవారం కానిస్టేబుల్ సంధ్యారాణి పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలువగా.. ఎస్పీ ఆమెకు మెడల్ ప్రదానం చేసి అభినందించారు. క్రీడాకారులు పట్టుదలతో సాధించిన విజయాలు పోలీస్ శాఖకు ఎంతో గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 7: వేసవి శిబిరాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి అన్నారు. వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 25 నుంచి మే 25 వరకు 30 రోజులపాటు నిర్వహించే వేసవి శిబిరాలకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం పట్టణంలోని కృష్ణ గోకులం పాఠశాలలో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ శిబిరంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు లాజిక్ లాంగ్వేజ్, లైఫ్ స్కిల్స్, కల్చరల్ కార్యక్రమాల్లో అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్మా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, రాజేశ్ కుమార్, కోశాధికారి భరత్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి బాలకృష్ణ, పేట జిల్లా ఇన్‌చార్జి పవన్‌కల్యాణ్, మండల ఇన్‌చార్జి భీమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో అవగాహన సదస్సు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 7: బాలబాలికలు చదువుపై దృష్టి పెట్టి విలువలతో కూడిన జీవన విధానం, క్రమశిక్షణతో ముందుకు సాగితేనే ఉత్తమ భవిష్యత్ ఉంటుందని సురక్ష పోలీసు కళాబృందం సూచించింది. శుక్రవారం ఏనుగొండ సమీపంలోని కేంద్రీయ విద్యాలయంలో ‘సురక్ష పోలీసు కళాబృందం’, ‘షీ టీం’, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సంయుక్తంగా

అవగాహన కల్పిస్తున్న కళాబృందం

సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాటపై అవగాహన కల్పించారు. ఇంటర్నెట్‌లో ఓటీపీ నెంబర్, బ్యాంక్ కార్డ్స్ నెంబర్స్ ఎవరికీ పంపించొద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నం.1930కి లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూం నం.8712659360కు లేదా సంబంధిత పోలీసు స్టేషన్‌కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలు వివరించారు. ఎవరూ బాల్య వివాహాలు చేసుకోవద్దని, ఎవరైనా అలా చేయాలని ప్రయత్నించినచో చైల్డ్ హెల్ప్ లైన్ నెం-1098కు ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో రూరల్ ఎస్సై శశిధర్, ఏఎస్సైలు భూపాల్‌రెడ్డి, వనజ, హెడ్‌కానిస్టేబుల్ బాలస్వామి, కేంద్రీయ విద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ దశరథరామ్, అధ్యాపకులు, కళాబృందం సభ్యులు రాములు, శ్రీనివాస్, షీటీమ్ సభ్యుడు రఘువరన్, ఏహెచ్‌టీయూ సభ్యుడు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 7: ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లాలో ఉదయం నిర్వహించిన పరీక్షలకు మొత్తం 1,035 మందికి 1,003 మంది విద్యార్థులు హాజరు కాగా 96.91శాతం నమోదైంది. మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలకు 905 మందికిగానూ 887 మంది హాజరయ్యారు. 98.01శాతం హాజరు నమోదైంది. జిల్లా ఇంటర్ విద్యాధికారి కౌసర్‌జహాన్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమాలో డీఐఈవో కార్యాలయ పర్యవేక్షకుడు సందీప్‌రెడ్డి, సీనియర్ సహాయకుడు సాధిక్, జూనియర్ సహాయకుడు ఆలీ పాల్గొన్నారు.

ప్రాక్టికల్స్‌ను పరిశీలిస్తున్న డీఐఈవో కౌసర్‌జహాన్

మద్యం తాగి వాహనాలు నడపరాదు

నారాయణపేట, ఫిబ్రవరి 7: మద్యం తాగి వాహనాలు నడపరాదని మహిళా ఎస్సై రేవతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తా వద్ద రోడ్డు భద్రతా నియమాలపై వాహనదారులు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడితే జరిమానాతోపాటు జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. వాహనాలు నడిపే వారు విధిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. వాహనాలు పరిమిత వేగంలో నడపాలని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు నరేశ్, గోవిందర్‌రెడ్డి, వాహనదారులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై రేవతి

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

దేవరకద్ర, ఫిబ్రవరి 7: మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న కొత్త రేషన్ కార్డుల కోసం నిర్వహిస్తున్న సర్వేను అధికారులు పక్కాగా నిర్వహించాలని తాసీల్దార్ కృష్ణయ్య సూచించారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో రేషన్‌కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. తాసీల్దార్‌తోపాటు ఎంపీడీవో శ్రీనివాసులు మీన్లో నిపల్లిలో సిబ్బంది నిర్వస్తున్న సర్వేను పరిశీలించారు.

ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

నవాబ్‌పేట, ఫిబ్రవరి 7: మండలంలోని దేపల్లిలో శుక్రవారం మండల అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. ప్రభుత్వం ఇటీవల దేపల్లిని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసింది. ఇందులో భాగంగానే దేపల్లికి 105 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరామ్ నాయక్ ఇల్లిల్లు తిరిగి వివరాలు తెలుసుకున్నారు.

విద్యార్థుల గురుతర బాధ్యత

హన్వాడ, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌గా స్పందన, అదనపు కలెక్టర్ రవితేజ, డీఈవో లావణ్య, ఎంఈవోగా విష్ణువర్ధన్, హెచ్ఎంగా సాయికీర్తన, ఆర్డీడీగా ప్రవీణ్‌కుమార్ వ్యవహరించారు. ఇతర విద్యార్థులు గురుతర బాధ్యత నిర్వర్తించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం హెచ్ఎం పద్మావతి, ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, అనిత, రమణమ్మ, జహూర్, సురేఖ విద్యార్థులను అభినందించారు.

ఉపాధ్యాయులతో విద్యార్థులు

డ్రంకెన్‌డ్రైవ్‌లో వ్యక్తికి జైలు శిక్ష

నవాబ్‌పేట, ఫిబ్రవరి 7: మండలంలోని సిద్దోటం గ్రామానికి చెందిన ఏనుగొండ వెంకటయ్యకు డ్రంకెన్‌డ్రైవ్‌లో జైలు శిక్ష విధించినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. శుక్రవారం నవాబ్‌పేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీసు సిబ్బంది తనిఖీలు చేపడుతుండగా.. వెంకటయ్య మద్యం తాగి నవాబ్‌పేటకు వస్తున్నాడు. పోలీసులు అతన్ని తనిఖీ చేయగా.. మద్యం తాగి బైక్ నడిపినట్లు తనిఖీల్లో రుజువు కావడంతో.. మహబూబ్‌నగర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శశిధర్ ఎదుట హాజరుపర్చగా మూడు రోజుల జైలు శిక్ష, రూ.5వేల జరిమానా విధించినట్లు వివరించారు. జరిమానా చెల్లించనందుకు అదనంగా మరోరోజు జైలు శిక్ష విధించి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

హమాలీల నిరసన.. నిలిచిన తూకాలు

హమాలీలతో మాట్లాడుతున్న అధికారులు

జడ్చర్ల, ఫిబ్రవరి 7: బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం సర్వర్ పనిచేయక టెండరు ప్రక్రియ ఆలస్యమైంది. టెండర్లు ఆలస్యమైనందున తూకాలు ఆలస్యమవుతాయని అర్ధరాత్రి దాటుతుందంటూ మార్కెట్ హమాలీలో తూకాలు వేయమని తెలుపడంతో కొద్దిసమయంపాటు ఆందోళన నెలకొంది. విషయం తెలుసుకున్న వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, సీఐ ఆదిరెడ్డితో పాటు మార్కెట్ అధికారులు హమాలీలతో మాట్లాడి వారికి సర్దిచెప్పారు. మార్కెట్‌కు వచ్చి వేరుశనగను తూకాలు వేయకపోతే రైతులు ఇబ్బందులు పడుతారని వారికి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, తూకాలను ప్రారంభించాలని సూచించారు. అధికారుల సూచనలతో హమాలీలు వేరుశనగ తూకాలు ప్రారంభించారు.

పారిశుధ్య పనుల పరిశీలన

స్థానికులతో మాట్లాడుతున్న పుర చైర్‌పర్సన్ పుష్పలత

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 7: మున్సిపాలిటీలోని 12వ వార్డులో పారిశుధ్య పనులను శుక్రవారం జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత పరిశీలించారు. కౌన్సిలర్ రఘురామ్‌గౌడ్‌తో కలసి వార్డులోని ఫ్రీడం పార్కును సందర్శించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం పరిశీలించారు. అలాగే డ్రైనేజీలు, వార్డులో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తొందరలోనే అవసరమైన డ్రైనేజీలు, సీసీరోడ్ల నిర్మాణాలను చేపడుతామని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు రాజుచారి, మహేందర్, ఆంజనేయులు, శేఖర్‌రెడ్డి, విజయ్, నర్సింహారెడ్డి, సాయిరెడ్డి, నారాయణస్వామి, రమణయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన ఉండాలి

మాట్లాడుతున్న లక్ష్మీపతి గౌడ్

నారాయణపేట, ఫిబ్రవరి 7: రాజ్యాంగం అందరికి సమానమైన హక్కులను కల్పించిందని, ప్రజలు హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే వాటిని నిర్భయంగా పొందవచ్చని పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేశ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతిగౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా న్యాయ సేవా సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని సాయి స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సహాయం అవసరమున్న వారు 15100 నెంబరుకు ఫోన్ చేసి సమస్య తెలియజేస్తే ఈ సంస్థ ద్వారా పరిష్కారం చూపనున్నట్లు పేర్కొన్నారు.

చలో ఢిల్లీకి ఎన్